# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 08 ఫిబ్రవరి, 2026 | పేజీలు :08


## సిసి కెమరాలు ప్రారంభించిన ఏసిపి మాధవి



**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలం పరిధిలోని బొంతుపల్లి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన నరహరి వీరారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు రూ. 1 లక్షల విలువగల 9 సిసి కెమెరాలను గ్రామంలో ఏర్పాటు చేశారు. ఈ మేరకు హుజురాబాద్ ఏసిపి మాధవి వారితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సిసి కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఒక సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసిన నరహరి కోమల్‌రెడ్డి, రాజిరెడ్డి, కొండాల్‌రెడ్డిలను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ బావు సంపత్, ఉపసర్పంచ్ చదువు నర్సింహారెడ్డి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మినారాయణ, ఎస్ఐ తిరుపతి, మహేందర్ రెడ్డి, చదువు జితేందర్‌రెడ్డి, తిరుపత, మంజుల, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో
# సిసి కెమెరాలు ఏర్పాటు



### ఇన్‌చార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన మున్సిపల్ ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ విధులపై ఆర్ఓలు, ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సిరిసిల్ల, వేములవాడలోని సీ నారాయణ రెడ్డి కళామందిరంలో కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. కౌంటింగ్ రోజున ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కించాలని సూచించారు. అనంతరం వార్డుల వారీగా ఓట్లు లెక్కించాలని, రౌండ్ల వారీగా పూర్తి అయిన తర్వాత ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అనుమతి ఉన్న అధికారులకు మినహా ఎవరికీ మొబైల్ ఫోన్లు కౌంటింగ్ కేంద్రాల్లోకి తీసుకువెళ్ళ కూడదని స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకా లను తూచా తప్పకుండా పాటిస్తూ లెక్కింపు జరిగేలా చూడాలని సూచించారు. సంబంధిత రిపోర్ట్ లు ఎప్పటి కప్పుడు పంపాలన్నారు. ఎన్నికల కౌంటింగ్ అధికారులు, సిబ్బంది తమకు నిర్దేశించిన విధుల పై పూర్తి అవగాహన పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, సిరిసిల్ల, ఖదీర్ పాషా, సంపత్ కుమార్, ట్రైనర్ మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం




## నాణ్యమైన విద్యతో పాటు
# రుచికరమైన ఆహారం అందించాలి

### కలెక్టర్ కె. హరిత

**ప్రజాపక్షం/రెబ్బెన :** ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. శనివారం రెబ్బెన మండలంలోని గంగాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కెజిబివి) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వంటశాల, తరగతి గదులు, పారిశుధ్య నిర్వహణను స్వయంగా పరిశీలించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించి ఉత్తమ విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు తెలిపారు. అనంతరం మండల పరిషత్, తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలని ఆదేశించారు. పులికుంట పాఠశాల, లక్ష్మీపూర్ నర్సరీలను పరిశీలించి మొక్కల సంరక్షణపై సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి గర్భిణులు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్, ఎంపిడిఒ, పంచాయతీ కార్యదర్శులు, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు
# పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

### అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

**ప్రజాపక్షం/పెద్దపల్లిరూరల్:** ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.రామగుండం నగరపాలక సంస్థ ఓటర్ జాబితాలో ఓటరు నమోదు కాబడి మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఫిబ్రవరి 7, 8 తేదీలలో అవకాశం కల్పించడం జరిగిందని, ఎన్టిపిసిటిటిఎస్ లోని ఎంప్లాయ్ డెవలప్మెంట్ సెంటర్ మిలీనియం హాల్లో పోస్టల్ బ్యాలెట్, ఓటు హక్కు వినియోగించుకోవడానికి ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. ఫిబ్రవరి 7,8 తేదీలలో ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం పని చేస్తుందని, పోస్టల్ బ్యాలెట్ కొరకు దరఖాస్తు చేసుకునే వారు నిర్ణీత ప్రొఫార్మాలో దరఖాస్తు పూరించి ఓటరు గుర్తింపు కార్డు ఎంప్లాయ్ గుర్తింపు కార్డు ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వులు జత పరిచి సమర్పించాలని, ఈ అవకాశాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్‌టిసి బస్సు, లారీని ఢీకొన్న ఇసుక లారీ

**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని తాడికల్ గ్రామంలో శనివారం యూరియ లోడుతో వస్తున్న లారీని ఢీకొన్న ఇసుక లారీ. యూరియ లారీని ఢీకొని ఆర్టీసీ బస్సును సైతం ఢీకొన్న సంఘటన జరిగింది.ఈ ప్రమాదంలో ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులతో పాటు యూరియ లారీ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా 108 వాహనంలో స్థానికులు గాయపడ్డ వారిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రయాణికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.హుజురాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో కరీంనగర్ నుండి హుజురాబాద్ వైపు వెళ్తుంది.మార్గమధ్యలో తాడికల్ లో యూరియ బస్తాల లోడ్‌తో వస్తున్న లారీని కరీంనగర్ వైపు వెళ్తున్న ఇసుక లారీ ఢీకొంది ఈ సంఘటనలో యూరియ లారీ బోల్తాపడగా లారీ డ్రైవర్ కు గాయాలయ్యాయి కరీంనగర్ నుండి ప్రయాణికులతో వస్తున్న ఆర్టీసీ బస్సును సైతం ఢీకొంది.ఈ ప్రమాదంలో గాయపడ్డ ప్రయాణికులను 108 వాహనంలో స్థానికులు హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న కేశవపట్నం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొ నివివరాలు సేకరించారు.



## సమ్మక్క సారక్క హుండీ లెక్కింపు

**ప్రజాపక్షం/వీణవంక:** కరీంనగర్ జిల్లా వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారంగా పేరుగాంచిన సమ్మక్క సారలమ్మ జాతర ఎంతో భక్తి శ్రద్ధలతో జరగగా శనివారం వీణవంక పోలీసు స్టేషన్ ఆవరణలో ఎండోమెంట్ అధికారుల సమక్షంలో హుండీ లెక్కించారు. రూ.765470 వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ, ఎస్ఐ ఆవుల తిరుపతి, జాతర నిర్వాహకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పోలీసుల చెక్

**ప్రజాపక్షం/వీణవంక:** వీణవంక మండలంలో కల్లుపల్లి గ్రామం నుంచి అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇసుక క్వారీ నుంచి అక్రమంగా సాగుతున్న వాహనాల రాకపోకలకు చెక్ పెట్టేందుకు ఎస్సై ఆవుల తిరుపతి ఇసుక క్వారీలోకి వెళ్లే దారిని జేసిపితో తవ్వి అక్రమ ఇసుక రవాణాకు చెక్ పెట్టారు. ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి ఇసుక తరలిస్తే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా అలివేలుమంగా పద్మావతి వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో శ్రీ అలివేలు మంగ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజున స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా జరగింది. ఉదయం 8.30 గంటలకు గరుడాదివాహము, ధ్వజారోహణం తో మొదలై, 9.30 గంటలకు పల్లకి సేవ తరువాత చూడముచ్చటగా జరిగిన స్వామి వారి ఎదురుకోలు కార్యక్రమంను భక్తులు కనులారా వీక్షించారు. పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా అధికారులందరూ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు మరియు పెద్దపల్లి జిల్లా అన్ని డిపార్ట్మెంట్ ల ఉద్యోగ,ఉద్యోగిమనులందరూ మరియు భక్తులందరూ స్వామి వారి కళ్యాణంను తిలకించి, స్వామి వారి ఆశీస్సులు స్వీకరించి, తదుపరి అన్నప్రసాదాన్ని సేవించి స్వామి వారి కృపా, కటాక్షాలకు పాత్రులయ్యారు. వేదిక మీద చిన్నారుల నృత్య ప్రదర్శనలు, కచేరీ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అరుణశ్రీ గారు పాల్గొన్నారు. 21 జంటలు కళ్యాణం మీద కూర్చొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బొంకూరి శంకర్, ఆలయ కోశాధికారి శ్రీకాంత్, ఆలయ సలహాదారు ప్రభాకర్, సంఘ సభ్యులు సందీప్ రెడ్డి, సందీప్ రావు, మహేందర్ రెడ్డి, సురేష్, అనిత, శిల్పా, సౌమ్య, సరిత, రాజకుమార్, రాకేష్ లు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఎక్సోడస్ వీడ్కోలు సంబరాలు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్‌లోని పద్మనగర్‌లో గల పారమిత హెరిటేజ్ స్కూల్ పదవ తరగతి విధ్యార్థుల వీడ్కోలు కార్యక్రమం ఎక్సోడస్ అనే పేరుతో నిర్వహించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు. గత పదకొండ సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విధ్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ , ఆత్మ నియంత్రణ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకున్నారని ఆయన కొనియాడారు. విధ్యార్థులు తాము నేర్చుకున్న విలువలనే ఆయుధాలుగా చేసుకుని సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ కాలం పాటు ఒకే గొడుగు కింద పెరిగిన విద్యార్థులు, తమ పాఠశాల విద్యాభ్యాసాన్ని ముగించుకుని వెళ్తున్న తరుణంలో పాత జ్ఞాపకాలను



నెమరేసుకున్నారు. తమ ఎదుగుదలకు తోడ్పడిన ఉపాధ్యాయ, ఉపాధ్యేతర బృందానికి కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు ఒకింత బావోద్వేగానికి లోనయ్యారు. తమ సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ తొమ్మిదవ తరగతి విధ్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్‌రావు, వియుయం ప్రసాద్, హన్మంతరావు, ప్రిన్సిపల్ గోపీకృష్ణ, కో ఆర్డినేటర్లు నాగరాజు, రాము, ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ ప్రొడక్ట్స్ అండ్ డిజిటల్ లిటరసీపై అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** యువత ఉద్యోగాలు సాధించాలంటే పోటీ ప్రపంచంలో నైపుణ్యం కలిగి ఉండాలని పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి రాజశేఖర్ అన్నారు.శనివారం రోజున పెద్దపల్లి లోని ఇండియన్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో టాస్క్ సెంటర్లో బ్యాంకింగ్ ప్రొడక్ట్స్ మరియు డిజిటల్ లిటరసీ,బ్యాంక్ జాబ్స్ మరియు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్, టాస్క్ డిస్ట్రిక్ట్ మేనేజర్ గంగా ప్రసాద్ పాల్గొన్నారు. డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ రాజశేఖర్ విద్యార్థులను ఉద్దేశించి విద్యార్థులు డిగ్రీ విద్యతో పాటుగా కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ముందు నుండే ప్రిపేర్ కావాలని గ్రూప్స్ కానీ, బ్యాంకింగ్ సెక్టార్, రైల్వే మరియు ప్రభుత్వ ఉద్యోగాలకు డిగ్రీ విద్య ప్రామాణికమని ఈ పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు సాధించాలంటే అన్ని రకాలైన నైపుణ్యాలు కలిగి ఉండాలని సూచించారు. అదేవిధంగా టాస్క్ డిస్ట్రిక్ట్




మేనేజర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ టాస్క్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిలో కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ అండ్ ఆప్టిట్యూడ్, ఇంటర్వ్యూ స్కిల్స్, స్పోకెన్ ఇంగ్లీష్ వాటికి సంబంధించిన అన్ని రకాలైన నైపుణ్యాలు ఇమిడి ఉన్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన బీకాం, బిబిఏ, బిఎస్సి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. మరియు టాస్క్ ప్లేస్మెంట్ ఆఫీసర్ కె. కుమార్ మరియు ఉపాధ్యాయులు ఎంఏ సమద్,సరస్వతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ప్రజాపక్షం/కరీంనగర్:** నగరాభివృద్ధిలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పాత్ర లేదని కరీంనగర్ ఎమ్మెల్యే గంగడుల కమలాకర్ వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమని బిజేపి నాయకుడు, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునీల్ రావు మాట్లాడుతూ .. నగరం అభివృద్ధిలో బిఆర్ఎస్ పాత్ర ఉందని



ప్రజలను మభ్యపెట్టే వ్యాఖ్యలు ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేయడం చాలా దుర్మార్గమన్నారు.2017 లో కరీంనగర్ నగర పాలక సంస్థకు స్మార్ట్ సిటీ హోదా వస్తే.. 2020 వరకు ఎలాంటి పనులు జరగపోవడానికి కారణాలు ఏమిటో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.నగర పాలక సంస్థ అభివృద్ధిలో బండి సంజయ్ తన బాధ్యతను సమర్థవంతంగా నెరవేర్చిన ప్రజల నాయకుడని కొనియాడారు. మున్సిపల్ కార్పోరేషన్ లో కార్పోరేటర్ గా పని చేసి... కరీంనగర్ ఎంపీగా.. ప్రస్తుతం కేంద్ర మంత్రిగా నగర ప్రజలకు విశేష సేవలు అందించారని అన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో కరీంనగర్ నగరంలో జరిగిన అభివృద్ధి కళ్ల ముందు కనబడుతుందన్నారు. 2017 లో కేంద్ర ప్రభుత్వం కరీంనగర్ ను స్మార్ట్ సిటీగా ప్రకటిస్తే ..2020 జనవరి లో తాను మేయర్ గా ప్రమాణ స్వీకారం చేసే వరకు కేవలం రూ. 19 లక్షల అభివృద్ధి పనులు మాత్రమే జరిగాయన్నారు. అనాడు గడిచిన రెండున్నర సంవత్సరాలు స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు జరగపోవడానికి కారణం ఏంటో కమలాకర్ తెలుపాలని డిమాండ్ చేశారు. చేయని అభివృద్ధిని చెప్పి ప్రజలను మభ్యపెట్టలేదని విరుచుకు పడ్డారు. ఈ మీడియా సమావేశంలో బండారి వేణు, తాటి ప్రభావతి, రామారావు తదిరులు పాల్గొన్నారు.

## ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**ప్రజాపక్షం/చొప్పదండి:** అధికార కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండి అభివృద్ధికి సహకరించాలని 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కనుమల రాజశేఖర్ కోరారు. పట్టణంలోని వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి తనకు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. ఎమ్మెల్యే సహకారంతో వార్డు లో అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## ఆధునిక సాంకేతికతో మిస్సింగ్ వ్యక్తి గుర్తింపు

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల క్రితం మిస్సింగ్ అయిన వ్యక్తిని కరీంనగర్ రూరల్ పోలీసులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో గుర్తించారు. మూడేళ్ల క్రితం గోదావరిఖనిలోని గౌతమి నగర్‌లోని తన అత్తవారి ఇంటి నుంచి తన బార్య అనూషతో ఉన్న అపోహల కారణంగా హస్తం సురేష్ (32) అనే వ్యక్తి స్వచ్ఛందంగా వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు. ఆ రోజు నుంచి కరీంనగర్ రూరల్ పోలీసులు స్థానిక విచారణలు, సాంకేతిక విశ్లేషణ, అంతరాష్ట్ర సమన్వయం ద్వారా నిరంతరంగా ప్రయత్నాలు చేశారు. విచారణలో బాగంగా మిస్సింగ్ వ్యక్తి విశాఖపట్నం నుంచి నేపాల్ దేశంలోని కాఠ్మండ్ ప్రాంతాలలో నివసిస్తున్నట్లు గుర్తించారు. దీంతో మిస్సింగ్ వ్యక్తి తానే కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్‌కు హాజరై సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. ఈ కేసును సిఐ నిరంజన్‌రెడ్డి పర్యవేక్షణలో సాంకేతిక ఆధారంగా విజయవంతంగా పరిష్కరించినట్లు పేర్కొన్నారు.

## సారంగాపూర్ ఫారెస్ట్‌లో ఫోక్‌సాంగ్ షూటింగ్ సందడి..

**ప్రజాపక్షం/సారంగాపూర్:** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల ఫారెస్ట్‌లో శనివారం బొమ్మరిల్లు ఫోక్స్ యూట్యూబ్‌చానెల్ వేణు,గంగాధర్ పర్యవేక్షణలో కడదాక తోడుంటనే పాటచిత్రికరణ డైరక్టర్ రాజ్‌నరెందర్ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న పాటకు హరిష్‌పటేల్ కెమెరా,సోనివైష్ణవి,ఈశ్వర్‌సాయి,ప్రధాన తారగణంతో చిత్రీకరణ సాగింది.ఈ పాటను చూడటానికి చుట్టుప్రక్కల గ్రామప్రజలు భారిసంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో కళాశ్రీ అధినేత గుండేటి రాజు,హేమారెడ్డి,శ్రీకాంత్,హరిప్రసాద్,మానాల నటరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పదమూడవ వార్డులో ఇంటింటా ప్రచారం

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం పూసాల పదమూడవ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆగండ్ల గట్టయ్య యాదవ్ విస్తృత ప్రచారం నిర్వహించారు.బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి వార్డు ఇంటింటి ప్రచారం చేపట్టి ప్రజలతో నేరుగా మాట్లాడారు. ప్రతి వీధి, కాలనీ, ప్రతి కుటుంబాన్ని కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ బీజేపీ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.స్థానిక సమస్యలపై స్పష్టమైన వివరణ ప్రచారంలో భాగంగా ప్రజల ముందుకు ముఖ్యమైన అంశాలను తీసుకువచ్చారు.డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం వర్షాకాలంలో మురుగు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఆధునిక డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.సిమెంట్ రోడ్ల నిర్మాణం మట్టి రోడ్ల స్థానంలో నాణ్యమైన సిమెంట్ రోడ్లు నిర్మించి, వార్డును అభివృద్ధి మార్గంలో నడిపిస్తామని తెలిపారు.పేదలకు ఇళ్ల స్థలాలు ఇళ్ల స్థలం లేని నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా గృహ స్థలాలు కల్పించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.పింఛన్లు పేదల హక్కువృద్ధులు, వికలాంగులు, వితంతువులు, నిరుపేదలకు పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి సౌకర్యాలుప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందేలా మౌలిక వసతులను బలోపేతం చేస్తామని తెలిపారు. ప్రజల స్పందన బీజేపీకే ఓటుప్రచారంలో ప్రజలు గట్టయ్య యాదవ్ తమ విలువైన ఓటు వేస్తామని స్పష్టంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆగండ్ల లింగయ్య,ఆగండ్ల శంకర్, ఆగండ్ల రాజు ఆగండ్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు మహిళలు, పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ఎంఎల్ఎ డా. సంజయ్ కుమార్



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల అర్బన్ మండల హస్నాబాద్ గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి రూ.10 లక్షల నిధులతో శంకుస్థాపన చేసిన అనంతరం గ్రామంలో వావిలాల మౌనిక మల్లేష్‌కు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి, జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఎంఎల్ఎ డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ ధరూర్ క్యాంప్‌లో రూ.5 కోట్లతో ఇందిరా మహిళా శక్తి భవనం నిర్మాణంలో ఉంది. ఉచిత బస్సు, సన్న బియ్యం, 200 యూనిట్ల కరెంటు, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ, రేషన్ కార్డులు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు అర్బన్ మండలంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద హస్నాబాద్‌ను ఎంపిక చేసి ఇండ్లను మంజూరు చేయటం జరిగిందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాజకీయాలకు అతీతంగా మహిళా సంఘాల భవనాల నిర్మాణాలు చేపట్టాలి అని ఆయన అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత ఏప్రిల్ లో ప్రారంభం కానుందని జగిత్యాల ఎంఎల్ఎ డా.సంజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ విజయలక్ష్మి, తహసీల్దార్ రామ్మోహన్, డిఇ మిలింద్, ఎంపిఒ వాసవి, గ్రామ సర్పంచ్ దమ్మ రాజవ్వ మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ప్రశాంత్, మాజీ ఏఎంసి చైర్మెన్ కొలుగురి దామోదర్ రావు, జిల్లా సర్పంచ్ ఫోరం అధ్యక్షులు గంగారెడ్డి, కార్యదర్శి ప్రమోద్, వార్డు సభ్యులు, మహిళ సంఘం సభ్యులు, గ్రామ మండల నాయకులు సర్పంచ్లులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్స్

**ప్రజాపక్షం/ముత్తారం :** ప్రభుత్వ పాఠశాల పదో తరగతి విద్యార్థుల కోసం శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ రూ.2.2 కోట్ల విలువైన ప్రతిభా పురస్కారాలను ప్రకటించింది. దీనికి సంబంధించిన చదువుకో తెలంగాణ ప్రచార కార్యక్రమాన్ని శనివారం ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో అలాగే ముత్తారం పోలీస్ స్టేషన్ లో స్థానిక సర్పంచ్ సూదాటి రవీందర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంటు గుజ్జుల రాజిరెడ్డి తోపాటు తదితరులు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.రాష్ట్ర స్థాయి టాపర్కు రూ.5 లక్షలు, జిల్లా టాపర్కు రూ.2 లక్షలు, నియోజకవర్గ టాపర్కు రూ.లక్ష, మండల టాపర్కు రూ.10 వేల నగదు బహుమతి ఇవ్వడం జరుగుతుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ గుజ్జుల రాజిరెడ్డి తెలిపారు

## గెలిపించుకున్నా.. ఇచ్చినమాట తప్పను..

మాజీ ఉపసర్పంచ్ పెంజర్ల దేవయ్య

**ప్రజాపక్షం/యల్లారెడ్డిపేట :** స్థానిక సంస్థల ఎన్నికలలో గొల్లపల్లి సర్పంచ్ అభ్యర్థిగా పెంజర్ల దేవయ్య, రాచర్ల గొల్లపల్లిలో ప్రస్తుతం సర్పంచ్‌గా ఉన్న కొండ రమేశ్‌గౌడ్‌కు గట్టిపోటీ ఇచ్చి రెండోస్థానం సాధించారు, అయినప్పటికి నిరాశచెందక గొల్లపల్లి ప్రజలకు చేరువగా ఉంటానని అందరికీ మాటిచ్చారు. సుమారు ముప్పైవేల రూపాయల విలువచేసే వంద సిమెంట్ బస్తాలు శాలివాహన సంఘం భవననిర్మాణానికి అందచేశారు. సర్పంచ్‌గా పరాజయం చెందినా.. ఇచ్చినమాట నిలబెట్టుకుంటున్నానని మీడియాతో మాట్లాడారు. సిమెంట్ బస్తాలు ఇచ్చినందుకు కుమ్మరిసంఘం సభ్యులు పెంజర్ల దేవయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దాసరి గణేశ్, దాసరపుచంద్రయ్య, మహేశ్, చంద్రం, రాజశేఖర్, మధు, అశోక్, సత్తయ్య, మధు, సత్యం పాల్గొన్నారు.

## సురక్షిత నీటి కోసం క్లోరినేషన్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం హరిపురంగ్రామ సర్పంచ్ సమత తిరుపతి ఆధ్వర్యంలో శనివారం నీటి ట్యాంకుల శుద్ధి, క్లోరినేషన్ కార్యక్రమం చేపట్టడం ప్రజారోగ్య దృష్ట్యా చాలా అభినందనీయమైన విషయం,కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను అరికట్టి మంచినీటిని అందించే లక్ష్యంతో ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినేషన్ ప్రక్రియను నిర్వహించారు.

## బిఆర్ఎస్ నుండి బూడిద సమ్మయ్య సస్పెన్షన్



**ప్రజాపక్షం/రామగిరి :** బిఆర్ఎస్ పార్టీ నుండి బూడిద సమ్మయ్యను సస్పెండ్ చేసినట్లు రామగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు శెంకేషి రవీందర్ శనివారం ప్రకటించారు. ఈమేరకు యైటింక్లైన్ కాలనీ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెంకట్రావ్ పల్లి కార్పొరేషన్‌లో విలీనం కాగానే బిఆర్ఎస్ గ్రామ కమిటీ రద్దయిందని, కానీ బూడిద సమ్మయ్య తానే అధ్యక్షుడిని అని చెప్పుకుని మోసం చేస్తుండటంతో అతన్ని పార్టీ నుండి తొలగిస్తున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 15 వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి బత్తిని స్వరూప భర్త బత్తిని శ్రీనివాస్ ఊసరవెల్లి కంటే ఎక్కువగా రంగులు మారుస్తాడని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ అన్ని పార్టీలు తిరిగి కార్పొరేటర్ టికెట్ కోసం మళ్లీ బిఆర్ఎస్‌ను సంప్రదించాడని ఊసరవెల్లలకు తాము టికెట్ ఇచ్చేది లేదని తేల్చి చెప్పడంతో అభ్యర్థి కరువైన కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్నాడని తెలిపారు. 15వ డివిజన్ ఓటర్లు అప్రమత్తంగా ఉండి ఊసరవెల్లి అభ్యర్థికి కాకుండా నిత్యం ప్రజలకు అండగా ఉండే బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ ను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో రైతు బంధు అధ్యక్షుడు మేదరవేణి బికుమార్ యాదవ్, నాయకులు కాపురవేన భాస్కర్, దామెరా శ్రీనివాస్, గద్దల శంకర్, ఊట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆదరించి ఆశీర్వదించండి.. ప్రతి పేదింటికి తోడుంటా

తండ్రి ఆశయ సాధన కోసమే
ప్రత్యక్ష రాజకీయాలోకి
గొట్టం మహేష్ సొంతగా మేనిఫెస్టో రిలీజ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** తన తండ్రి కీర్తిశేషులు గొట్టం మల్లయ్య ఆశయ సాధన కోసమే తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి ప్రస్తుతం జరుగుతున్న సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఎన్నికల్లో తొమ్మిదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా సింహం గుర్తుపై పోటీ చేస్తున్నానని తొమ్మిదో వార్డు ప్రజలు తనని ఆదరించి ఆశీర్వదిస్తే ప్రతి పేదింటికి పెద్దన్నల తోడుంటానని తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి గొట్టం మహేష్. సుల్తానాబాద్ పట్టణంలో మంచి పేరు సుస్థిర రాజకీయ అనుభవం గల కీర్తిశేషులు గొట్టం మల్లయ్య తనయుడుగా, విద్యావంతుడిగా గొట్టం మహేష్ కు ప్రజలలో మంచి అభిప్రాయం ఉంది. తన సొంత డబ్బులను సైతం లెక్కచేయకుండా తాను నమ్ముకున్న పార్టీ అభివృద్ధి కోసం కొన్ని సంవత్సరాలుగా నిరంతరం సేవలు చేసి పార్టీ పెద్దల చేతిలో టికెట్ ఆశించి మోసపోయిన నిరాశతో కృంగిపోకుండా తన వార్డు ప్రజలు ఇచ్చిన బలంతో వార్డు ప్రజలే బలంగా భావించి సింహం గుర్తుపై బరిలో నిలిచి విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. తన తండ్రి సుల్తానాబాద్ పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి పేదవారికి ఎప్పుడూ అండగా నిలిచారని. అదే ఆశయ సాధనతో ప్రతి పేదింటి పెద్దన్నగా తన తండ్రి ఆశయాలను కొనసాగిస్తూ తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గా తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే తొమ్మిదో వార్డులో ఏ ఆడపిల్ల వివాహానికైనా 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తన సొంత ఖర్చులతో అందిస్తానని వార్డులోని మహిళా సోదరిమనులకు హామీ ఇస్తున్నారు. అంతేకాకుండా తొమ్మిదో వార్డులో ఆడబిడ్డ జన్మిస్తే పదివేల పదహార్లు, మగ బిడ్డ జన్మిస్తే 5016ల రూపాయలను ఆర్థిక సహాయంగా అందిస్తానని, ప్రత్యర్థులకు సైతం భయం పుట్టించేలా తన మేనిఫెస్టోను విడుదల చేశారు.

## అవకాశం ఇస్తే వార్డును సుందరంగా తీర్చిదిద్దుతా



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అవకాశం ఇస్తే వార్డును సుందరంగా తీర్చిదిద్దుతా చొప్పరి అంజలి అరుణ్ కుమార్ అన్నారు. ఇట్టి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత పదిహేనవ వార్డులో చొప్పరి అంజలి అరుణ్ కుమార్ లను గెలిపించాలని విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యం సునీత మాట్లాడుతూ , మున్సిపల్ ఎన్నికల్లో పదిహేనవ వార్డు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కారు గుర్తుపై పోటీ చేస్తున్న చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా ప్రచారం చేస్తూ విజయం దిశగా అడుగులు వేస్తున్నారని, ప్రచారంలో చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కు అడుగడుగున నీరాజనాలు పలుకుతున్నారని, తాను గెలిస్తే వార్డులో ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు నిరంతరం మంచినీటి సరఫరాతో పాటు విద్యా వైద్యం పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి వార్డును సుందరంగా తీర్చిదిద్దుతారని తెలిపారు. పదిహేనవ వార్డులో అంజలి అరుణ్ కుమార్ ప్రచారం విజయం దిశగా అడుగులు వేస్తూ హోరా హోరీగా కొనసాగిస్తున్నారు.వార్డు అన్ని వర్గాల ప్రజలు చొప్పరి అంజలి అరుణ్ కుమార్ కారు గుర్తు విజయం కాయమంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యం సునీత, పురం రమణ, వేయిగండ్ల నరేందర్, గుర్రం కనుక భూషణం, చొప్పరి సాయికుమార్, బొజ్జ శరత్, చొప్పరి వంశీ, ఎండి వాయిద్, టిఆర్ఎస్ నాయకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఐఇఎల్‌టిఎస్ అవగాహన కార్యక్రమం

- బిసి అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ఈనెల 9న బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ ఐఇఎల్‌టిఎస్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని వెనుకబడిన తరగతులు అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్‌లో ఐఇఎల్‌టిఎస్ ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ డిగ్రీ పాసైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు కీలకమైన ఐఇఎల్‌టిఎస్ (ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్) ఉచిత కోచింగ్ పై ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఈనెల 9వ తేదీన సోమవారం రోజు బీసీ స్టడీ సర్కిల్ కరీంనగర్ లో ఈ శిక్షణకు నిర్వహిస్తున్నామని, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పక హాజర్వకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో విదేశాలలో విద్య, ఉద్యోగం ఆంగ్ల భాష నైపుణ్యాలను అంచనా వేసే అంతర్జాతీయ పరీక్ష పై విదేశాలలో ఉన్న అత్యున్నత విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించేందుకు గల అవకాశాలను, వాటికి కావాల్సిన స్కిల్స్ పై అవగాహన కార్యక్రమం ఉంటుందని, జిల్లాలోని డిగ్రీ పాసైన విద్యార్థులు, ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు ఐఇఎల్‌టిఎస్ ఉచిత కోచింగ్ కు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు నేరుగా తమ దరఖాస్తులను బిసి స్టడీ సర్కిల్ కరీంనగర్ లో టెన్త్, ఇంటర్, డిగ్రీ, కులం, ఆదాయం సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజ్ ఫొటోస్ రెండు సంబంధిత ధ్రువపత్రాలతో నేరుగా అందజేయాలని, మరిన్ని వివరాలకు 040 24071178, 0878 2268686 నెంబర్లు యందు సంప్రదించాలని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గెలుపు దిశగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ ప్రచారం



**ప్రజా పక్షం/సుల్తానాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డు లో కారు జోరు పెరిగింది.గెలుపు దిశగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ ప్రచారం కొనసాగుతుంది.14వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గుర్రాల స్వప్న శ్రీనివాస్ ప్రచారానికి భారీ స్పందన లభిస్తోంది. ఇంటింటికి నిర్వహించిన ప్రచారంలో కారు గుర్తుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు.గుర్రాల స్వప్న శ్రీనివాస్ ప్రచారానికి భారీ స్పందనతో,వార్డుప్రజల నీరాజనాల మధ్య ప్రచారం జోరుగా సాగుతుండడంతో ఇక విజయమే మిగిలిందంటూ, వార్డు ప్రజలు తమ ఆశాభావాలను వ్యక్తపరుస్తున్నారు. విజయోత్సవానికి సిద్ధం కావలసిన పర్వమే మిగిలిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. కాగా శనివారం 14వ వార్డులో జరిగిన ఇంటింటి ప్రచారంలో ప్రజల నుండి భారీ స్పందన లభిస్తుండడంతో, ఈ సందర్భంగా గుర్రాల స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ తాను గతంలో చేసిన అభివృద్ధి పనులే విజయానికి నాంది పలుకుతాయాని, 14వ వార్డు ప్రజలు మరొక అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని గుర్రాల స్వప్న శ్రీనివాస్ వార్డుప్రజలను కోరారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

వడ్లూరి సరిత శ్రీనివాస్

**ప్రజాపక్షం/చొప్పదండి :** మున్సిపల్ ఎన్నికల్లో తనను గెలిపిస్తే చొప్పదండి మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి వడ్లూరి సరిత శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని ఒకటో వార్డులో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇతర పార్టీలు కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సహాయ సహకారాలతో వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా తనను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నెవురి మల్లయ్య, చీకట్ల అంజయ్య, బిసవేని కుమార్, చీకట్ల గంగరాజు, యముండ్ల వంశీ, యముండ్ల ఐలయ్య, చిల్ల శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రీకాంత్ తదితరులున్నారు.

# అదును చూసి భార్యను హతమార్చిన భర్త

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** మద్యానికి బానిసై పని చేయకుండా త్రాగి వచ్చి కొడుతున్నాడని భార్య భర్తల మధ్య గొడవలు జరగడంతో భార్యపై పగ పెంచుకున్న భర్త భార్య ప్రాణాన్ని బలిగొన్నాడు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఆదరవేని మల్లయ్యకు 25 సం. క్రితం ఉప్పరిపేట కి చెందిన సత్తవ్వతో పెద్దల సమక్షంలో వివాహం జరుగగా కొడుకు కూతురు సంతానం ఉన్నారు. కాగా కొంతకాలంగా ఆదరవేని మల్లయ్య అతిగా మద్యం సేవిస్తు పని చేయకుండా త్రాగి వచ్చి భార్య సత్తవ్వను కొడుతూ గొడవలు పెట్టుకావడంతో గోడవల విషయమై పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయితీలు జరగడంతో పిల్లలు కూడా తనతో మాట్లాడడం లేదని బార్య సత్తవ్వ మీద కోపం పెంచుకున్న మల్లయ్య తన బార్య వొంటరిని చేసిందన్న పగతో బార్య సత్తవ్వని చంపాలనే సమయం కోసం చూస్తుండగా తన కూతురు తన ఫ్రెండ్స్ తో కలిసి హైదరాబాద్ పోవడం కొడుకు హైదరాబాద్ లోనే ఉండడంతో ఇంట్లో మల్లయ్య బార్య సత్తవ్వ ఉండడంతో అదే అదునుగా చూసి అర్థరాత్రి సమయంలో బార్య గాఢ నిద్రలో ఉన్న సమయంలో గొడ్డలితో సత్తవ్వ నుదుటి మీద నరికి కూరగాయలు కోసే చాక్ తో గొంతు కోసి కోపంతో గొడ్డలితో పైశాచికంగా నరికకి బార్య సత్తవ్వ చనిపోయిందని నిర్ధారించుకొని అక్కడి నుండి పారిపోగా లక్ష్మీపూర్ గ్రామ శివారులో జగిత్యాల రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టామని జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ తెలిపారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం

**ప్రజాపక్షం/ముత్తారం :** మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ప్రచారంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఒడ్నాల శ్రీనన్న గెలుపును కాంక్షిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.

## 16న నియోజకవర్గ స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలు ఫిబ్రవరి 16 వ తేదీలలో సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్లు ఎంఈఓ రాజయ్య తెలిపారు. వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు.క్రీడాకారులు ఆధార్ కార్డు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ కాపీతో హాజరు కావాలని సూచించారు.వివరాల కోసం ఎస్‌జీఎఫ్ మండలం కార్యదర్శి తాండ్ర ప్రణయ్ (09618336976), పీడీ లు వెంకటేష్ (09959779827), శ్రీవాణి, సత్యనారాయణ 9396540067 లను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి రమేష్, వెంకటేష్. విష్ణు, మధుకర్, హరికృష్ణ, రాజేందర్, ప్రశాంత్, సదానందం, సత్యం, అజ్జు, కుమార్, శ్రీవాణి, సంధ్య, సరోజ, మణిమాల, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్నంగా ఓట్లు అభ్యర్థించిన మిట్టపల్లి ప్రవీణ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ పుర పాలక పోరులో భాగంగా పట్టణంలోని నాలుగో వార్డ్ లో బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా మిట్టపల్లి ప్రవీణ్ ఎన్నికల బరిలో నిలిచారు.సామాజిక సేవకుడిగా గుర్తింపు ఉన్న మిట్టపల్లి ప్రవీణ్ గెలుపు దిశగా తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా శనివారం సుల్తానాబాద్ పట్టణంలో తన ప్రచారాన్ని వినూత్నంగా నిర్వహించారు.జాతీయ రహదారి పక్కన గల టీ స్టాల్ లో చాయ్ పెడుతూ ఓటర్ల చూపును ఆకర్షించారు. అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ తాను రాజకీయాలతో సంబంధం లేకుండానే ఆపదలో ఉన్నవారికి తనకు తోచిన విధంగా ఎల్లవేళల సాయ సహకారాలు అందించానని అన్నారు. నాలుగో వార్డ్ ఓటర్ మహాశయులు తనని కౌన్సిలర్ గా భారీ మెజార్టీతో గెలిపించాలని గతంలో లేని విధంగా నాలుగవ వార్డు అభివృద్ధి చేసి చూపుతానని ఓటర్లకు మాట ఇచ్చాడు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి ప్రవీణ్ తోపాటు బిజెపి శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## బిజెపిని గెలిపిస్తేనే సమస్యలు దూరం అవుతాయి



**ప్రజాపక్షం/రాయికల్ :** రాయికల్ పట్టణంలో బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తేనే వార్డుల్లోని సమస్యలు దూరమవుతాయని బీజేపీ జిల్లా ఎన్నికల ఇన్చార్జి గడ్డం శ్రీనివాస్ అన్నారు.శనివారం స్థానిక విఎస్ గార్డెన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ రంగులు మార్చిన ఊసరవెల్లిలా మాటలు మారుస్తుందని,తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత రాష్ట్రానికి కాపలా కుక్కగా ఉంటానని, దళితున్ని ముఖ్యమంత్రిగా చేస్తానని కెసిఆర్ ముఖ్యమంత్రి గద్దెనెక్కి కాళేశ్వరం ప్రాజెక్టులో డబ్బులు దండుకున్నారని ఆరోపించారు. ప్రపంచంలో ఎక్కడా లేని కుంభకోణాలు చేసిన ఘనత కేసిఆర్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీని స్వయంగా కేసీఆర్ కూతురు కవితనే విమర్శిస్తుందని, రాష్ట్రంలో మోసం,దగా,కుంభకోణాలు,అధికార దుర్వినియోగాలు కేవలం బీఆర్ఎస్ పార్టీకే చెందుతావని, కేసిఆర్ తర్వాత ముఖ్యమంత్రి పదవిని ఎక్కేందుకు రేవంత్ రెడ్డి,అమలుకు నోచుకొని 6 గ్యారంటీలు,420 హామీలను మేనిఫెస్టిలో పెట్టి ప్రజలను మభ్య పెట్టారని,ముఖ్యమంత్రి హోదాలో ఉండి తెలంగాణలో లంకె బిందెలు ఉన్నాయని అనుకుంటే కాళీ కుండలు ఉన్నాయని తెలంగాణ ప్రజల గౌరవానికి భంగం కలిగేలా మాట్లాడడం సబబు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, తిరుపతి, కోశాధికారి దశరథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కుర్మా మల్లారెడ్డి, నాయకులు ధర్మపురి, మచ్చ నారాయణ, భాగ్యలక్ష్మి , ముత్యంరెడ్డి తిరుపతి, లక్ష్మి నారాయ, తదితరులు పాల్గొన్నారు.

## ప్లేస్మెంట్లో ఉద్యోగాలు సాధించిన కళాశాల విద్యార్థులు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లర్నింగ్ డేటా సైన్స్ ఇంజనీరింగ్ లో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థుల కొరకు క్యాంపస్ ప్లేస్మెంట్స్ లో సిఐఎస్ టెక్నాలజీస్ హైదరాబాద్ కంపెనీలో కాలేజీకి చెందిన 11 మంది విద్యార్థులు ఎంపిక అయినట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తొడుపునూరి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ ఎడవెల్లి నవత మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రతి సంవత్సరము చివరి సంవత్సరం విద్యార్థులకు ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలని ప్రక్రియలో ప్రయత్నం చేస్తున్నట్టు తెలిపారు.గత వారంలో జరిగిన క్యాంపస్ ప్లేస్మెంట్ లో కూడా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 31 మందికి ఉద్యోగం సాధించినట్లు తెలిపారు.ఈ నెలలో గూగుల్ మరియు ఇతర కంపెనీలు కళాశాలకి క్యాంపస్ ప్లేస్మెంట్స్‌కి వస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బైపీసీ విద్యార్థులకు కూడా ఇంజనీరింగ్ కోర్సులు బయోటెక్నాలజీ ఫార్మాట్యుటికల్ ఇంజనీరింగ్ బయోమెడికల్ సైన్స్ లాంటి ఎమర్జెన్సీ కోర్సులు అని నడుపుతున్న ఏకైక కళాశాల తమదని తెలిపారు.

## ఆయిల్ పామ్ తోటలను సందర్శించిన జిల్లా ఉద్యాన అధికారి



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని దట్నూర్ గ్రామంలో సాగు చేస్తున్న వివిధ ఆయిల్ పామ్ తోటలతో పాటు గ్రామ శివారులలో ఓరగంటి రమణారావు ,రాజశేఖర్ రావు 23 ఎకరాల్లో సాగు చేస్తున్న ఆయిల్ పామ్ తోటలను శనివారం జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యామ్ ప్రసాద్ సందర్శించి వారు పరిశీలించారు. రైతులకు పలు సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి రైతులు మంచి లాభాలు పొందాలన్నారు.పంట సాగులో యాజమాన్య పద్ధతులు ఎరువుల వినియోగం గెలకోత సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు.అనంతరం ఆయిల్ పామ్ తోటలో వివిధ దశలలో ఉన్న ఆయిల్ పామ్ గెలలను పరిశీలించి వాటికి తగు ఎరువుల యాజమాన్యం పద్ధతులను వివరించారు.ఒక్కో ఆయిల్ పామ్ చెట్టుకు దాదాపు10 నుండి 12 గెలలు వేయగా గెల్లల నాణ్యత పరిమాణంను పరిశీలించారు . మొత్తం తోటలోని గెలలు మొదటి దఫాగా ఏప్రిల్ మే నెలల్లో పక్వానికి వచ్చి కోతకు అనుకూలంగా ఉంటాయని తెలిపారు. జిల్లాలో 2022 23 ఫిబ్రవరి మార్చి నెలల్లో నాటిన ఆయిల్ పామ్ తోటల్లో దాదాపు 90 శాతం వరకు ఏప్రిల్మే నెలల్లో కోతకు రావడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులందరు ఉద్యాన శాఖ సలహాలు సూచనలు పాటించడం జరిగిందని, 2 3 నెలల్లో కోతకు వచ్చే ఆయిల్ పామ్ తోటల రైతులు సంయమనం పాటించి సూచించిన యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. అదే విధముగా గెలల కోతకు సంబంధించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గెలలు కోసే విధానం గురించి ఉద్యాన శాఖ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి ఉద్యాన అధికారి అర్చన, హెచ్ ఈ ఓ లు వంశీ, అన్వేష్, ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ డి సి ఓ వెంకటేష్ ,రాజేశ్వర్ రావు,సత్యనారాయణ రావు, రాంచందర్ రావు ,అయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

## కనక సోమేశ్వర జాతర విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఈనెల 15వ తేదీన మహాశివరాత్రిని పురస్కరించుకొని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన శ్రీ కనక సోమేశ్వర ఆలయంలో జరిగే జాతర ఉత్సవాలను భక్తులు విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్న అన్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో రూపొందించిన పోస్టర్ ను గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ సభ్యులు శివదీక్ష స్వాములతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు పంచాయతీ పాలకవర్గ సభ్యులు శివదీక్ష స్వాములు భక్తులు తదితరులున్నారు.

## మల్లాపూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/మల్లాపూర్ :** ఇటీవలే నూతనంగా ఎన్నికైన మల్లాపూర్ లయన్స్ క్లబ్ చైర్మన్ రేవెల్లి తిరుపతి, కార్యవర్గ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగారావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శనివారం మర్యాదపూర్వకంగా కలిసిన నూతన లయన్స్ క్లబ్ పాల్గవర్గాన్ని జువ్వడి అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి మిల్కా నవీన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గడ్డం లక్పతి రెడ్డి, తదితరులు ఉన్నారు.

## గొర్రెపల్లిలో మహిళా సంఘ భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో మహిళ సంఘ భవనానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయగా గ్రామ సర్పంచ్ ఏలేటి వెంకట్ రెడ్డి ఏఎంసీ చైర్మన్ పుష్పలత నరసయ్య తో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామంలోని మహిళా సంఘాల సమావేశానికి ప్రభుత్వం నూతన భవనాలు కేటాయించడం సంతోషదాయకమని నిర్మాణం త్వరతరిగతన చేపట్టి మహిళలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు జలపతి రెడ్డి, ఉప సర్పంచ్ తోటరాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ రాజన్న,గ్రామ మండల ప్రజా ప్రతినిధులు,మహిళా సంఘాల అధ్యక్షురాలు,గ్రామస్తులు తదితరులున్నారు.

## కౌన్సిలర్ బరి నుండి తప్పకున్న స్వతంత్ర అభ్యర్థి

**ప్రజాపక్షం/జగిత్యాల :** జగిత్యాల మున్సిపల్ ఎన్నికలు రోజురోజుకో మలుపు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ టికెట్లు దక్కించుకున్న నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రచారం నిర్వహిస్తున్నారు. మరో వైపు కాంగ్రెస్ టికెట్లు దక్కని రెబల్స్‌గా స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలిచిన అభ్యర్థులకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి మరో వైపు ప్రచారం చేస్తున్నారు. దీంతో జగిత్యాల పట్టణ ఓటర్లు అయోమయానికి గురవుతున్న సమయంలో ఓ స్వతంత్ర అభ్యర్థిని ఏకంగా బరిలోనుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించడం జగిత్యాలలో సంచలనం రేపింది. జిల్లా కేంద్రంలోని 28వ వార్డు నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గుంటి జగదీశ్వర్ తన సతీమణి ఇందిరకు కాంగ్రెస్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తూ డీసీసీ అధ్యక్షుడు నందయ్యకు ధరఖాస్తు చేసుకున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీ నాయకుడు చంద పృథ్వీధర్ సతీమణి సుచరితకు కాంగ్రెస్ నాయకులు టికెట్ ఇచ్చారు. దీంతో తీవ్ర అసంతృప్తిలో ఉన్న గుంటి జగదీశ్వర్ఇందిర శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. 28వ వార్డునుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. అధిస్టానం జగిత్యాల ఎన్నికలపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు సలీం, ప్రధాన కార్యదర్శి దిలీప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సరిత తదితరులు ఉన్నారు.

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి



ప్రజాపక్షం/బాల్కొండః మండల కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వృక్షశాస్త్రం విభాగం నుండి డాక్టర్ శిరీష్ ఫీల్డ్ ట్రిప్ తీసుకెళ్లారు. నిర్మల్‌లోని గండి రామన్న దేవాలయ సమీపంలో విద్యార్థులు అనేక మొక్కలను హరితవనంలో పరిశీలించారు. ఇట్టి ఫీల్డ్ ట్రిప్ విద్యార్థులకు సబ్జెక్టు సంబంధించి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ప్రిన్సిపాల డాక్టర్ వేణుప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు చాలా ఉత్సాహంతో, ఆహ్లాదకర వాతావరణం అనేక రకాల మొక్కలను పరిశీలించి వాటిని అధ్యయనం చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాద బాధితుడికి గల్ఫ్ కార్మికుల అండ

### రూ. 86 వేల ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం / జన్నారం : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గల్ఫ్ కార్మికుని కుటుంబానికి రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సభ్యులు శనివారం రూ. 86 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు ఉప్పు గంగన్న పెద్ద కుమారుడు అనిల్ గురువారం సాయంత్రం జరిగిన బైక్ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకున్నారు. గల్ఫ్ కమిటీ అధ్యక్షులు ఉప్పు తిరుపతి, వ్యవస్థాపకులు సేపూరి గోపాల్, మల్లారెడ్డి, శివనూరి శ్రీనివాస్, నరేష్, సతీష్, సురేష్, రమేష్, బోదాసు మల్లేష్, నాగేష్, గోపాల్, రాజేందర్ పాల్గొన్నారు.

## జీవితంలో ఎదగాలంటే విద్యను అభ్యసించాలి




ప్రజాపక్షం/బోధన్ః విద్యార్థుల జీవితంలో ఎదగాలంటే విద్యను తప్పనిసరిగా అభ్యసించాలని విద్యతోనే ఉన్నతస్థితికి ఎదుగుతారని భారతీయం సత్యవాణి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలోని శ్రీ విజయసాయి ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారతీయం సత్యవాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు చదువు జీతం కోసం, జీవితం కోసం చదవాలని, అనాదిగా భారతదేశం వేదములు సాంస్కృతి సాంప్రదాయాలకు వ ఇలువలకు నిలవైనదని, దానిని నేటితరం విస్మరిస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలను పక్క వారి పిల్లలతో పోల్చకుండా పిల్లలోని సృజనాత్మకతను గుర్తించి వారి అభిరుచులకు తగిన విధంగా పిల్లలను పెంచాలని తల్లిదండ్రులకు సూచించారు. నేటి యువత మత్తు పదార్థాలు కలుపుతున్న వాటికి బానిస కాకూడదని, మెదడుకు పని పెట్టే ఝాన్సీ రాణి, వివేకానందుడు వంటి ప్రముఖులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, పిఆర్‌ఓ చక్రవర్తి, అధ్యాపక బృందం, ప్రసూన, సువర్చల, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు ఎత్తులకు పైఎత్తులు

### ముందే గుట్టుగా పంపిణీ జరుతున్న మద్యం, డబ్బు...

ప్రజాపక్షం/మంచిర్యాల టౌన్ : ఎలాగైనా గెలుపే లక్ష్యంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ బరిలో దిగిన వివిధ పార్టీల అభ్యర్థులు ఎత్తులకు పై ఎత్తులు వేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకునే పనిలో బిజి బిజిగా ఉన్నారు. తెల్లవారు మొదలు అర్థరాత్రి వరకు సమయం దొరికినప్పుడల్లా డివిజన్‌లోని ఓటర్లను కలుస్తు ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరిస్తామని, ఓట్లు వేయాలని, గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతామని ఓటరు దేవుళ్ళను కాళ్ళవేళ్ళ పడే పనిలో పడ్డారు. కొన్ని డివిజన్‌లలో బరిలో ఉన్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌ఎస్, ఇతర పార్టీలతో పాటు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఏ ఇంట్లో ఎన్ని ఓట్లు ఉన్నాయో తెలుసుకుని ఎక్కువ ఓట్లు ఉన్న ఇండ్లకు నేరుగా వెళ్లి వారికి ఏం కావాలో మొహమాటం లేకుండా అడిగి ఇచ్చి ఓట్లు వేయించుకుని గెలుపులో భాగస్వామ్యం కావాలని కాళ్ళా వేళ్ళా ప్రాధేయపడుతున్నారు. ప్రచారం ఈ నెల 9వ తేదీతో ముగుస్తుండటంతో రెండు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉండటంతో ఉదయం 8 గంటల నుండి ప్రచార రథంతో పెద్దఎత్తున అనుచరులు, నాయకులతో ప్రచారాన్ని డివిజన్‌లోని గల్లీల్లో హోరెత్తిస్తు ఎదుటి పార్టీ అభ్యర్థుల ప్రచారానికి ధీటుగా ఉండాలనే ఆలోచనలో ఒకరికి మించి ఒకరు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇదంతా ఇలా ఉంటే కొన్ని వార్డులలో మాస్ ఓటర్లు అభ్యర్థులను, వారి అనుచరులను నేరుగా ఓటు వేస్తే తమకేంటని ప్రశ్నిస్తున్నారు. కొందరు తమ ఈ అభివృద్ధి పనులు చేస్తేనే ఓటు వేస్తామని చెప్తుంటే ఇంకొంత మంది ముందుకువచ్చి డబ్బులు, మందు ఇస్తేనే ఓట్లు పడుతాయని నిర్ణయంగా అడుగుతుండటంతో అభ్యర్థులు ప్రచారానికి రెండు రోజుల గడువు ఉన్నప్పటికి ఇప్పటికే ఇలాంటి వారికి మందు బాటిళ్ళు, మాంసం, డబ్బు పంపిణీ కొన్ని ప్రాంతాల్లో చేసేశారు. బరిలో ఉన్న డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థులకు కొంత మంది ఓటర్ల నుండి ఇలాంటి సమస్య ఎదుర్కొంటునే మరో రంగా ఆ వార్డులో సీటు ఆశించి భంగపడ్డ వారు ఓటర్లను తమ పార్టీ అభ్యర్థులకే వ్యతిరేకంగా చాపకింద నీరుగా ఇంటింటికి వెళ్లి గుట్టుగా ప్రచారం చేస్తుండటం అభ్యర్థులకు ప్రమాదంగా మారే అవకాశాలు లేకపోలేదు. తమకు రాని సీటు పక్క వార్డు వారికి ఇచ్చిన గెలిపించాలనే విషయంలో భంగపడ్డ అభ్యర్థులు జీర్ణించుకోలేక పైకి తమ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలని ప్రచారంలో ఉంటూనే రాత్రి రాజకీయాలకు తెరలేపి వారిశైలిలో వ్యతిరేక ప్రచారాన్ని కూడా చేస్తున్నారని ఓటర్లే స్వయంగా అభ్యర్థుల అనుచరులకు చెప్పడం ఒకింత అభ్యర్థులకు భయం పుట్టిస్తోంది. కార్పొరేషన్ బరిలో ఉన్న అన్ని పార్టీల అభ్యర్థులు తమ దైన శైలిలో ప్రచారాన్ని నిర్వహిస్తునే అటు ఓటర్లను ఇటు సొంత కార్యకర్తలను అన్ని విధాలుగా భరిస్తు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

## ఎంపిడిఒ కార్యాలయం ఎదుట ధర్నా, వినతి



ప్రజాపక్షం/బాల్కొండ : టియుసిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసీల్దార్‌కు టియుసిఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తెన్న వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా కొట్లాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తీసుకరావటం జరిగిందని ఇది కార్మికులకు అన్యాయం చేసేలా ఉందని కార్మికులు సంఘాన్ని పెట్టుకునే హక్కు సంఘటితమయ్యే హక్కు నిరసన చేసే హక్కులపై ఉక్కుపాదం మోపే విధంగా ఉందన్నారు. ఈనెల 12న జరిగే దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక రంగానికి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సజీర్, నిఖిల్, లలిత, లావణ్య, లక్ష్మి, విజయలక్ష్మి, గంగామణి, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పరామర్శ



ప్రజాపక్షం/బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన సీనియర్ సిటిజన్ అధ్యక్షులు ఆడెపు మనోహార్,రవీందర్, జయరాం తల్లి ఆడెపు రాంబాయి మృతి చెందగా శనివారం వారి కుటుంబ సభ్యులను టీజీఎండీసీ చైర్మన్ అనిల్ పరామర్శించారు.మండల అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్, గంగాధర్, కపిల్‌కుమార్, నాగేష్, హన్మంతు, దిలీప్ ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం




ప్రజాపక్షం/బోధన్ః బిఆర్‌ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని బోధన్ పట్టణంలోని 23వ వార్డు అభ్యర్థి ప్రభావతి ని అత్యధిక మేజార్టీతో గెలిపించాలని ఆయేషా ట్రస్ట్ చైర్మన్, ఆయేషా ఫాతిమా ఓటర్లను కోరారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శనివారం పట్టణంలోని పలు వార్డులలో బిఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 23వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభావతికి మద్దతుగా కార్యకర్తలతో కలిసి వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భీమ్‌గల్‌ను మున్సిపాలిటీగా మార్చి.. అభివృద్ధి

### 40 కోట్లతో 100 పడకల ఆస్పత్రి

### ఎమ్మెల్యే బాల్కొండ,వేముల



ప్రజాపక్షం/భీమ్‌గల్ః భీమ్‌గల్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 3, 5, 6 వార్డులలో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బాల్కొండ ఎమ్మెల్యే, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భీమ్‌గల్‌ను గ్రామస్థాయి నుంచి మున్సిపాలిటీగా మార్చడమే కాకుండా సుమారు 200 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకవచ్చి పట్టణాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దామని తెలిపారు. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధితో భీమ్‌గల్‌లో భూముల మార్కెట్ విలువ పెరిగింది వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. భీమ్‌గల్‌లో మిగిలిపోయిన అదనపు పనుల కోసం తాను 10 కోట్లు మంజూరు చేశానని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కక్ష్యపూరితంగా ఆ పనులను రెండేళ్లుగా నిలిపివేసిందని ఆరోపించారు. పనులు ప్రారంభించకుండా ప్రజలను ఇబ్బంది పెట్టి ఎన్నికలు రాగానే శంకుస్థాపనల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య దైవం లింబాద్రి గుట్టకు వెళ్లే రోడ్డును సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో పాటు 4 లైన్ల రోడ్డుగా అభివృద్ధి చేయటంతో పాటు గిరి ప్రదక్షిణ రోడ్డును కూడా పూర్తి చేశామని గుర్తు చేవారు. అలాగే నిజామాబాద్, ఆర్మూర్ వెళ్లాల్సిన అవసరం లేకుండా భీమ్‌గల్‌లోనే వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో 40 కోట్లతో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేసి 80 శాతం పనులు పూర్తి చేశామని, అయినా మిగిలిన పనులు చేయకుండా ఆస్పత్రిని ప్రారంభించకపోవటం దురదృష్టకరమన్నారు. 6 కోట్లతో ప్రారంభించిన మార్కెట్ పనులు భీమ్‌గల్ బస్సు డిపోను కూడా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. బస్సు డిపోలో బస్సులు లేవని, కండక్టర్లకు కూడా లేరని అక్కడ బర్లు పడుకుంటున్నాయని విమర్శించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని చెప్పి 25 నెలలైనా ఒక్క రూపాయి ఇవ్వలేదని, అంటే ఒక్కో మహిళకు రూ.62500 బాకీ పడిందని వ్యాఖ్యానించారు. అవ్వతాతలకు 4 వేల పింఛన్ ఇవ్వక గత 25 నెలల్లో 50 వేలు బాకీ పడిందన్నారు. తులం బంగారం, రైతు రుణమాఫీ, రైతుబంధు హామీలన్ని మాటలకే పరిమితమయ్యాయని తెలిపారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే తీర్పు రావలని, బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తేనే ప్రభుత్వం భయపడి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తుందన్నారు. బీజేపీకి ఓటు వేసి ఓటును వృథా చేసుకోవద్దని కోరారు. రాష్ట్రం నుండి కేంద్రానికి అధిక పన్నులు వెళుతున్నా కేంద్రం మాత్రం నిధులు కేటాయించటం లేదని రాష్ట్రం నుండి 8 మంది కాంగ్రెస్, 8 మంది బీజేపీ ఎంపీలున్నా రాష్ట్రానికి ఒరిగింది శూన్యమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ప్రజలతో కలిసి ఉంటారని, సమస్య వచ్చిన వెంటనే ప్రజల పక్షాన నిలబడతారని తెలిపారు. తాను చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుని భీమ్‌గల్ భవిష్యత్తు కోసం కారు గుర్తుపై ఓటేసి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులు బోదిరే లావణ్య నర్సయ్య, నీలం లావణ్య గంగాధర్, మూత లింబాద్రిలను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన నిలబడి భీమ్‌గల్ అభివృద్ధి కోసం నిరంతరం పోరాడుతానని మా అభ్యర్థులను గెలిపించండి మిగిలిపోయిన పనులన్నింటిని దగ్గరుండి పూర్తి చేయిస్తామని మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హామీనిచ్చారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వార్డును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వండి

ప్రజాపక్షం/బోధన్ః బోధన్ పట్టణంలోని రెండవ వార్డును అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వార్డు అభ్యర్థి మీర్ గౌస్ ఓటర్లను కోరారు. శనివారం వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో మాట్లాడుతూ వార్డులో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీ తరపున రెండవ వార్డులో పోటీ చేస్తున్నానని మీర్ గౌస్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ గుర్తు చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మేజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రమాబాయి గొప్ప త్యాగమూర్తి



**ప్రజాపక్షం / కెరమెరి :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగమూర్తి అని కెరమెరి సర్పంచ్ పెందోర్ ఆనందరావు కొనియాడారు. రమాబాయి 128వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ మెమోరియల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆనందరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఉన్నత విద్య అభ్యసించడంలో రమాబాయి కీలక పాత్ర పోషించి ఆయనకు అండగా నిలిచారని పేర్కొన్నారు. తుమ్మగూడ సర్పంచ్ కుంరం భీంరావు, అంబేద్కర్ మెమోరియల్ అధ్యక్షుడు గాయక్వాడ్ శివాజీ, నాయకులు రఘునాథ్, తాలీమ్ ఖాన్, ఫయ్యాజ్, ముజ్జు, భరత్, కాంబ్లె దత్తు పాల్గొన్నారు.

**కౌటాల :** మహనీయురాలు మాతా రమాబాయ్ 128వ జయంతి వేడుకలను కౌటాల గ్రామంలోని జేత్వన్ బుద్ధవిహార్‌లో మహిళా సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళిన సమయంలో ఆమె ఎన్నో కష్టాలను ఓర్చి, కుటుంబాన్ని సాకుతూ ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారని కొనియాడారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతూ సామాజిక మార్పు కోసం త్యాగం చేసిన రమాబాయ్ నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ఆమె పడిన తపన వెలకట్టలేనిదని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రతినిధులు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఎంఇఒ అంజయ్యను తొలగించాలి

ఉపాధ్యాయ సంఘాల డిమాండ్

**ప్రజాపక్షం / తిర్యాణి :** తిర్యాణి మండల విద్యాశాఖాధికారి అంజయ్యను వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఎంఇఒ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ శనివారం ఆయనకు వ్యతిరేకంగా లిఖితపూర్వక ఫిర్యాదు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎంఇఒ అంజయ్య బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఉపాధ్యాయులను మానసిక వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సెలవుల మంజూరులో తీవ్ర వివక్ష చూపుతూ మెడికల్ లీవ్ వంటి అత్యవసర సెలవులను కూడా నిరాకరిస్తున్నారని మండిపడ్డారు. తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను బెదిరించడం, ఫోన్ కాల్‌కు స్పందించకపోవడం, అసభ్యంగా ప్రవర్తించడం వంటి చర్యలతో ఉపాధ్యాయులను అవమానిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఇఒ వైఖరి వల్ల మండలంలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని, ఆయనను తొలగించకపోతే దశలవారీగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యదర్శి దేవ్ షా, టిడబ్ల్యూటియు మండల అధ్యక్షుడు పి. గంగారాం, ప్రధాన కార్యదర్శి నైతం లచ్చు, భారిక్ రావు, మారుతి పాల్గొన్నారు.

# క్షయవ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ

**ప్రజాపక్షం / జన్నారం :** ప్రధాన మంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జన్నారం గ్రామాల్లో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా టీబి ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని తెలిపారు. శిబిరంలో భాగంగా 88 మందికి ఎక్స్ రే పరీక్షలు, 10 మందికి థుమడ్ పరీక్షలు, 50 మందికి హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా నిర్వహించినట్లు



ఈ కార్యక్రమంలో జన్నారం సర్పంచ్ కళావతి నంద నాయక్, పంచాయతీ కార్యదర్శి శ్రీపాల్, వార్డు సభ్యులు, బి.సురేష్, ప్రవీణ్, ఎక్స్ రే టెక్నీషియన్ టి. పోచయ్య, రషీద్ ఖాన్, బి. శుభశ్ర, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఋశ్యముఖ పర్వతంపై శ్రీ బాలాజీ దివ్య పూజలు

**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి మండలం బొక్కలగుట్ట పరిధిలోని ఋశ్యముఖ పర్వతంపై వెలసిన శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులకు శుభఫలితాలు చేకూర్చే ఉద్దేశంతో ఈ దివ్య పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా చేపట్టనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ పూజల నిర్వహణకు అనుభవజ్ఞులైన నరసింహచారి అర్చకులను నియమించినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతి శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ప్రత్యేక పూజలు జరుగుతాయని వివరించారు. ఋశ్యముఖ పర్వతంపై కొలువుదీరిన స్వామిని దర్శించుకోవడం వల్ల భక్తుల కష్టాలు తొలగి ఆయురారో



గ్యాలు, ఐశ్వర్యాలు చేకూరుతాయని తెలిపారు. ఈ పుణ్య క్షేత్రంలో జరిగే పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# సిఎం కప్ క్రీడల్లో సింగరేణి విద్యార్థుల ప్రతిభ

**ప్రజాపక్షం / మందమర్రి :** చెన్నూర్ మినీ స్టేడియంలో నిర్వహించిన సిఎం కప్ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో మందమర్రి సింగరేణి పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను చాటి ఆరు పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం తెలిపారు. శనివారం పాఠశాలలో విజేతలను అభినందించి మాట్లాడారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు మానసిక స్థైర్యం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. అథ్లెటిక్స్, ఫీల్డ్ ట్రాక్ వంటి వివిధ విభాగాల్లో సింగరేణి విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొని ప్రతిభ కనబరిచారని కొనియా



డారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎ. శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బిసి నాయకుడిపై బెదిరింపులు దుర్మార్గం

రేగుంట సునీల్ మాదిగ డిమాండ్

**ప్రజాపక్షం / చెన్నూర్ :** బిసి ఉద్యమ నాయకుడు సిద్ది రమేష్ యాదవ్‌ను బెదిరింపులకు గురి చేస్తున్న శ్యామసుందర్ దేవదాను వెంటనే అరెస్ట్ చేయాలని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ డిమాండ్ చేశారు. రాజస్థాన్, గుజరాత్ మార్వాడీలు స్థానికంగా పొందిన బీసీ కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రమంగా బిసి సర్టిఫికెట్లు పొందేందుకు మార్వాడీలు చేస్తున్న కుట్రలను రమేష్ యాదవ్ అడ్డుకున్నందుకే ఆయనపై దాడికి ప్రయత్నిస్తున్నారని సునీల్ మాదిగ ఆరోపించారు. నిందితుడు శ్యామసుందర్ దేవదా బాధితుడి ఇంటి చుట్టూ తిరుగుతూ, ఫోన్లలో బెది



రింపులకు పాల్పడటంపై తీవ్రంగా మండిపడ్డారు. వ్యాపారాల కోసం వచ్చి స్థానిక బిసిల అవకాశాలను కొల్లగొట్టాలని చూడటం దుర్మార్గమని పేర్కొన్నారు. ఇప్పటికే మార్వాడీలకు బిసి సర్టిఫికెట్లు జారీ చేసి ఉంటే వాటిని రద్దు చేయాలని, ఇందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అణగారిన వర్గాల కోసం పోరాడుతున్న రమేష్ యాదవ్‌కు మాదిగ సమాజం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గుడుంబా తయారుదారుడికి రూ. 25,000 వేలు జరిమానా

**ప్రజాపక్షం/బోథ్ :** బోథ్ మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ సచిన్ తండ్రి ఉత్తమ్ అనే వ్యక్తి పలుమార్లు గుడుంబా తయారు చేస్తూ దొరకడంతో శనివారం బోథ్ తహసీల్దార్ సుభాష్ కు 25,000 రూపాయలు జరిమానా విధించినారు.జరిమానాను సదరు వ్యక్తితో చాలను రూపంలో కట్టించినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.ఎవరైనా మహారాష్ట్ర కి చెందిన లిక్కర్ గానీ,గుడుంబా,బెల్లం కలిగి ఉన్న,అమ్మిన,రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్



జుల్ఫికర్ అహ్మద్ తెలిపారు.

# అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం / కాసిపేట :** కాసిపేట మండలం గుండ్లపాడ్ గ్రామంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన పెంద్రం నాగు కుటుంబానికి సమాజ సేవకులు శనివారం అండగా నిలిచారు. ప్రమాద విషయం తెలుసుకున్న సామాజిక కార్యకర్తలు ఎంబడి కిషన్, కల్కి సేవకులు సమ్మన్న, వెద్మ బాబురావు బాధితులను పరామర్శించి వారికి నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో ఇల్లు, సామాగ్రి కోల్పోయి వీధిన పడిన బాధిత కుటుంబానికి తమవంతు సహాయంగా 5,001 రూపాయల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, చీరలు, దుప్పట్లను అందజేసినట్లు తెలిపారు. కష్టసమయంలో బాధితులకు ధైర్యం చెప్పి తమ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. సమాజ సేవకుల ఉదారతను గ్రామస్తులు అభినందిస్తూ అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం కూడా తగిన సహాయం అందించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెంద్రం సోనేరావు, శంకర్, బొజ్జిరావ్ పాల్గొన్నారు.

# హెడ్ చైన్ మెన్ పదోన్నతి పరీక్షలు నిర్వహణ



**ప్రజాపక్షం / మందమర్రి :** మందమర్రి ఏరియాలో ఇంటర్నల్ చైన్ మెన్ గ్రేడ్–డి నుంచి హెడ్ చైన్ మెన్ గ్రేడ్–డి పదోన్నతులకు సంబంధించి ప్రాక్టికల్, థియరీ పరీక్షలను శనివారం నిర్వహించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో కమిటీ సభ్యుల పర్యవేక్షణలో ఈ పరీక్షలు విజయవంతంగా జరిగాయి. హెడ్ చైన్ మెన్ గ్రేడ్ డి కేటగిరీలో రెండు ఖాళీ పోస్టులకు గాను నలుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా ఒక అభ్యర్థి మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ఈ పదోన్నతి పరీక్షలను ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్, ఏరియా సర్వే ఆఫీసర్ దేశాయ్, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డిజిఎం ఐఇడి కిరణ్ కుమార్, డిప్యూటీ ఎస్ఎస్ఓ ఎ. ప్రసాదరావు పర్యవేక్షించారు. పరీక్షల నిర్వహణ పూర్తిగా నిబంధనల ప్రకారం పారదర్శకంగా జరిగిందని అధికారులు వెల్లడించారు.

# అభివృద్ధికి బాటలు వేస్తా.. ఒక్క అవకాశం ఇవ్వండి

బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మైలారపు సుధాకర్

**ప్రజాపక్షం / లక్సెట్టిపేట :** మున్సిపల్ ఎన్నికల్లో తనను ఓటుతో ఆశీర్వదిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని 14వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి మైలారపు సుధాకర్ తెలిపారు. శనివారం వార్డు పరిధిలోని కాలనీల్లో ఆయన ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ వార్డులో మీలో ఒకరిగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అభివృద్ధి కోసం తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. రాబోయే పాలక వర్గంలో తనకు మున్సిపల్ వైస్ ఛైర్మన్ అయ్యే అవకాశం కూడా ఉందని, తద్వారా వార్డుకు మరిన్ని నిధులు సాధించి ప్రగతి పథంలో నడిపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి పరామర్శ



ప్రజాపక్షం/ముత్తారం : పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన అల్లాడి సూర్యారావు జత కొద్దిరోజుల క్రితం మృతిచెందగా బాధిత కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి గౌడ్, మాజీ ఎంపిటిసి శీలం తిరుపతి తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు బిక్కినేని కరుణాకర్ రావు, రాజేశ్వర్ రావు, అల్లాడి మాధవరావు, సంపత్ రావు, లక్ష్మీ నరసింహా రావు తో పాటు తదితరులు ఉన్నారు.

# ప్రజారోగ్య సేవలను మరింత మెరుగుపరచాలి

### వైద్య ఆరోగ్యశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

ప్రజాపక్షం/కరీంనగర్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజా ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వైద్యాధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వివిధ సామాజిక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమకూర్చిన అధునాతన పరికరాలను ఉపయోగిస్తూ రోగులకు మరింత విస్తృత సేవ అందించాలని అన్నారు. ఆస్పత్రుల్లో ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఉచిత మందుల వివరాల బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గైనకాలజీ, పిల్లల వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు సమన్వయంతో గర్భిణీలు, శిశువులకు సేవలు అందించాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. శుక్రవారం సభలకు వైద్యాధికారులు హాజరై ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు లభించే ఉచిత పరీక్షలు, మందులు, చికిత్స పట్ల అవగాహన కల్పించాలని ఆదేశించారు. తద్వారా ప్రభుత్వాసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచవచ్చని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న చిన్నారులను గుర్తించి ఎన్.ఆర్.సికి రిఫర్ చేయాలని అన్నారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆస్పత్రులకు అత్యవసరంగా కావలసిన ఇతర పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఆసుపత్రుల్లో రోగుల అటెండర్లు కూర్చునేందుకు బెంచీలు తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. వయసును బట్టి చిన్నారులకు, శిశువులకు ఇవ్వాల్సిన అన్ని రకాల టీకాలను సమయం ప్రకారం ఇవ్వాలని ఆదేశించారు. టీకాల సమయం విషయంలో తల్లిదండ్రులను అప్రమత్తం తెలిపారు. ఇమ్యునైజేషన్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీబీ పరీక్షల సంఖ్య పెంచి జబ్బు ఉన్న వారిని గుర్తించాలని, మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం అధికారి సనా, జి.జి.హెచ్ ఆర్.ఎం.ఓ నవీన ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# నిర్మల్ మున్సిపల్ బరిలో 'పోరక'జోరు..

## మార్పు కోసమే వాహెద్ సోఫీకి ఓటేయాలన్న ఆప్ నేతలు



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : నిర్మల్ మున్సిపాలిటీలో దశాబ్దాలుగా పేరుకుపోయిన సమస్యలకు చరమగీతం పాడాలంటే రాజకీయ మార్పు అనివార్యమని,ఆ మార్పు కేవలం ఆమ్ ఆద్మీ పార్టీతోనే సాధ్యమని పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సయ్యద్ హైదర్ ఉద్ఘాటించారు.శనివారం పట్టణంలోని పలు వార్డుల్లో ఆప్ అభ్యర్థి వాహెద్ సోఫీ మొహమ్మద్ అబ్దుల్ గెలుపును,కాంక్షిస్తూ గడప గడపకు ఆమ్ ఆద్మీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.సామాన్యుడికి అండగా నిలిచే పాలనే లక్ష్యంగా అభ్యర్థితో కలిసి ఆయన ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా సయ్యద్ హైదర్ మాట్లాడుతూ ఇన్నాళ్లు నిర్మల్‌ను ఏలిన పార్టీలు కేవలం ఓట్ల రాజకీయాలకే పరిమితమయ్యాయని,సామాన్యుడి ప్రాథమిక అవసరాలను విస్మరించాయని విమర్శించారు.ఢిల్లీ,పంజాబ్ రాష్ట్రాలు ఆప్ ప్రభుత్వం అందిస్తున్న ఆదర్శవంతమైన అభివృద్ధిని నిర్మల్‌లో కూడా సాకారం చేయాలంటే విద్యావంతుడైన వాహెద్ సోఫీ వంటి వ్యక్తిని గెలిపించుకోవాలని కోరారు.విద్యావంతులు చట్టసభల్లోకి అడుగుపెట్టినప్పుడే ప్రజా సమస్యలపై గట్టిగా గొంతు వినిపించగలరని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థి మాట్లాడుతూ..స్థానిక సమస్యలైన మురుగు నీటి పారుదల,తాగునీటి ఎద్దడి వంటి వాటిని తాను స్వయంగా చూశానని,గెలిచిన వెంటనే డ్రైనేజీ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రాధాన్యత ఇస్తానని హామీ ఇచ్చారు.మున్సిపల్ కార్యాలయాల్లో పైసా ఖర్చు లేని,అవినీతి రహిత పారదర్శక పాలనను అందిస్తానని స్పష్టం చేశారు.నేను మీ ఇంటి బిడ్డను..రాజకీయ నాయకుల చుట్టూ తిరిగే పని లేకుండా మీ కష్టాల్లో తోడుంటాను..మీ అమూల్యమైన ఓటును చీపురు గుర్తుకు వేసి ఆశీర్వదించండి"అని ఆయన ప్రజలకు భావోద్వేగంగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ స్థానిక నాయకులు,కార్యకర్తలు,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వాహెద్ సోఫీకి తమ మద్దతు ప్రకటించారు.

# 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి..

ప్రజాపక్షం/ముథోల్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని,కార్మికుల హక్కులను హరించివేసే నాలుగు లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,ఈ ఫిబ్రవరి 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని,తెలంగాణ ప్రగతిశీల బీడీ యూనియన్(టియుసిఐ)జిల్లా నాయకులు వి.గోదావరి అన్నారు.శనివారం ముథోల్ లోని చార్ బాయ్,శివాజీ బీడీ కంపెనీల్లో కార్మికులతో కలిసి సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు.ప్రస్తుతం బడ్జెట్లో కేటాయించిన నిధులు, ప్రస్తుతం బడ్జెట్లో కేటాయించిన నిధులు ప్రస్తుత చెల్లింపులకే సరిపోతాయని,మరి 120 పని దినాలకు డబ్బులు ఎక్కడి నుంచి తెస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు.అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్ చట్టాలను తీసుకువచ్చి కార్మికులపై పని భారాన్ని మోపడాన్ని ఆమె తప్పు బట్టారు.కార్మికుల అదనపు శ్రమను దోచుకొని బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెట్టే కుట్రలో భాగమేనని ఆరోపించారు.అదేవిధంగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పాలనను మెడలు వంచేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సార్వత్రిక సమ్మెలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆమె అన్ని రంగాల ఈ కార్యక్రమంలో ఏఐయుకెఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేందర్,కార్మికులు పాల్గొన్నారు.





నిర్మల్ టౌన్ : కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహించనున్న దేవవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియూ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.హరిత పిలుపునిచ్చారు.శనివారం నిర్మల్ పట్టణంలో సమ్మెకు సంబంధించిన పోస్టర్లను ఆమె యూనియన్ నాయకులతో కలిసి విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎం.హరిత మాట్లాడుతూ..కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ సంపదను,కార్మిక వర్గ శ్రమను కార్పొరేట్లకు కారుచౌకగా దోచిపెడుతోందని విమర్శించారు.ముఖ్యంగా బీడీ పరిశ్రమపై జీఎస్టీ విధించడం వల్ల ఈ రంగం తీవ్రంగా దెబ్బతింటోందని,లక్షలాది మంది కార్మికుల ఉపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.బీడీ కార్మికులకు నష్టం చేకూర్చే "కోట్పా" చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.కార్మికుల ప్రధాన డిమాండ్లను వివరిస్తూ..బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులందరికీ ఎలాంటి షరతులు లేకుండా జీవన భృతిని అమలు చేయాలని,కనీస పెన్షన్‌ను నెలకు రూ.9000 లకు పెంచాలని కోరారు.అలాగే ప్రస్తుత కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేసి,కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

# అవకాశం ఇవ్వండి.. అన్నలా తోడుండి..అభివృద్ధి చేస్తా..



ప్రజాపక్షం/ఖానాపూర్ : మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 11వ వార్డులో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ఎనుగందుల నారాయణ ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు.శనివారం వార్డులోని ప్రతి వీధిలో,ప్రతి ఇంటికి తిరుగుతూ ఓటర్లను కలిసి తన కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.11వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు.ప్రచారంలో భాగంగా ఎనుగుందుల నారాయణ మాట్లాడుతూ వార్డులో మౌలిక వసతుల కల్పనే తన తొలి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.మురుగునీటి సమస్య పరిష్కారానికి డ్రైనేజీలు,కొత్త సీసీ రోడ్లు,రాత్రి వేళల్లో ఇబ్బంది లేకుండా వీధి దీపాలు స్వచ్ఛమైన వాటర్ ఇంటింటికి వచ్చేలా చూస్తానని పేర్కొన్నారు.వార్డు ప్రజలందరూ నా కుటుంబ సభ్యులేనని,ఏ సమస్య వచ్చినా ఏ సమయంలోనైనా మీ ఇంట్లో ఒక అన్నలా,తమ్ముడిలా,మీతోబుట్టువు లా మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎనుగందుల నారాయణ అన్నారు. పోల్సాని అనిల్‌రావ్,పడాల శేఖర్,శ్రవణ్,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తుల స్వీకరణ

### అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్,కలెక్టర్



ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ : జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాధ్యమ్‌తో కూడిన వెబ్‌సైట్‌ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.202628 సంవత్సరాలకు గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని,అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయబడతాయని పేర్కొన్నారు.మీడియా యాజమాన్యాలు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల సూచించారు.ఆ జాబితాలో ఉన్న అభ్యర్థులు (https://ipr. telan gana.gov.in)వెబ్‌సైట్ ద్వారా ఈ నెల 9వ తేదీ నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి..



ప్రజాపక్షం/బోథ్ : కేంద్ర ప్రభుత్వ కార్మికరైతు ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి.గోవర్ధన్.పోస్టర్ శనివారం బోథ్ విడుదలచేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4వ లేబర్ కోడ్ కార్మికుల హక్కులనున కాలరాస్తూ,కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందని తీవ్రంగా విమర్శించారు.ఈ లేబర్ కోడ్‌ను వెంటనే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీడీ కార్మికులకు కనీస పెన్షన్ 7500 ఇవ్వాలి,జీఎస్టీ ని రద్దు చేయాలని అన్నారు.జీవనభృతి అర్హులైన కార్మికులకు ప్రతి ఒక్కళ్ళకి 2016 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికులు,రైతులు,పేద ప్రజలకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు,కవిత,మల్లవ,గురుబాయి,భగీరథ,రాజమణి, నారాయణ,అడెల్లి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాత రమాబాయి 128వ జయంతి వేడుకలు..

ప్రజాపక్షం/తానూర్ : మండలంలోని ఆయా గ్రామాలకు పాటు.. హిప్పెల్లి,గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత సతీమణి మా తా రమాబాయి 128వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.జయంతిని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ గంగసాగర్‌శివరాం,తో పాటు రమాయి మహిళా మండల అధ్యక్షురాలు వైశాలి,వర్ష,స్థానిక మహిళలు,గ్రామస్తులు,యువకులు,రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విజయంలో సతీమణి రమాబాయి చేసిన త్యాగమే నిదర్శనమని,అణగారిన వర్గాల కొరకు తన భర్త పోరాటపటిమకు అండగా నిలుస్తూ అందరిని అక్కున చేర్చుకున్న మహాతల్లి ఆమె చేసిన సేవలను గుర్తుచేశారు.నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకుని ఆమె అడుగుజాడల్లో నడవాలని అన్నారు.



## ఫ్రీ విల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాపక్షం/పాలకుర్తి: పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి ఫ్రీ విల్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని ఎంఈవో పి నర్సయ్య అన్నారు. శనివారం మండలంలోని పాలకుర్తి, ఈరవెన్ను గ్రామంలో ఫ్రీ విల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యార్థులు సేవాగుణం అలవర్చుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వినయ్, చైర్ పర్సన్ మానస, అడ్వైజర్ బాబు, ప్రధాన కార్యదర్శి పవన్ కళ్యాణ్, శోభారాణి, కోశాధికారి , ఉపాధ్యాయ బృందం, పాల్గొన్నారు.

## ప్రజా సేవ కోసం కల్నల్ డాక్టర్ భిక్షపతి సతీమణి



ప్రజాపక్షం/జనగామ :దేశ సేవలో పాల్గొని కల్నల్‌గా, డాక్టర్‌గా గుర్తింపు పొందిన డాక్టర్ మాచర్ల బిక్షపతి సతీమణి స్వరూప మాచర్ల జనగామ పట్టణ ంలోని 16వ వార్డు నుండి పోటీ చేస్తున్నారు. డాక్టర్ కల్నల్ బిక్షపతి బహుజన వాదంతో పనిచేయడంతో పాటు అనేక సభలు,సమావేశాల్లో పాల్గొని సమస్యల పరిష్కారాలపై మాట్లాడారు, చర్చించారు. ఆయన ప్రభుత్వ హాస్పటల్‌లో డాక్టర్‌గా పని చేస్తుండడంతో ఆయన సతీమణిని పోటీలో ఉంచారు. 16వ వార్డు బిజెపి అభ్యర్థిగా బరిలోకి దింపగా అక్కడి సమస్యలపై అధ్య యనం చేసిన మాచర్ల స్వరూప మున్సిపాల్టీ నుండి పరిష్కారం అయ్యే సమస్యలను ప్రజలకు వివరిస్తున్నారు. వినూత్నంగా ప్రచా రం చేస్తూ ప్రజల మెప్పు పొందుతున్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉండడంతో ఆపటు తమ హాస్పటల్ నుండి వైద్యం అందించడం, యువత గ్రూప్స్ పరీక్షలకు స్టడి మెటీరియల్ ఇవ్వడం, అగ్నిపథ్ ద్వారా ఆర్మీలో చేరడానికి శిక్షణ, కాలనీలో సమ స్యలను పరిష్కరించడం, ఆడపిల్లలకు ఉచిత కరాటే ఇప్పించడం వంటి అనేక అంశాల్ని ప్రస్తావిస్తున్నారు. 16వ వార్డుల్లో మాచర్ల స్వరూపను ప్రజలు ఆదరించడంతో పాటు మిలటరీలో పనిచేసిన వారికి భోజనం పెట్టిన, చదువుకున్న వ్యక్తిగా ఆమెను ఆదరిస్తున్న పరిస్థితి ఉంది.

## అన్యాక్రాంతమైన పురాతన దారికి ఎట్టకేలకు మోక్షం

### రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పాత నక్షా దారిపై హద్దులు ఏర్పాటు

ప్రజాపక్షం/కాళేశ్వరం:జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో అన్యాక్రాంతమైన పురాతన కాలం నాటి రహదారికి సరస్వతి అంత్య పుష్కరాల పుణ్యమా అని ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ ఆదేశాల మేరకు కన్నెపల్లి అంతర్ రాష్ట్ర వంతెన జాతీయ రహదారి నుండి మధునపోచమ్మ చెట్టు మీదుగా ఎయిర్టెల్ టవర్ వరకు కాళేశ్వరం గ్రామంలోకి వెళ్ళే పురాతన నక్షా గొలుసు రహదారి అన్యాక్రాంతం చెందడంతో శనివారం రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో సర్వే చేపట్టి ఫార్మేషన్ రోడ్డు నిర్మాణం పనులకు హద్దులు ఏర్పాటు చేసారు. కాళేశ్వరం క్షేత్రం అభివృద్ధి చెందని పురాతన కాలంలో కాళేశ్వరంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుండి అప్పటి మహాదేవపూర్ బ్లాక్ కేంద్రానికి ఇట్టి ప్రధాన రహదారి గుండా రాకపోకలు కొనసాగిస్తుండేవారు. కాళేశ్వరం క్షేత్రం క్రమేపీ అభివృద్ధి చెంది నూతన రహదారులు ఏర్పడ్డాయి.దీనిలో భాగంగా పాత దారి కాస్తా మరుగున పడటంతో ఈ రహదారి అన్యాక్రాంతానికి గురి చెందింది. ఈ సందర్భంగా పోలీసుల సహకారంతో పాత నక్షా రహదారిని పునరుజ్జీవం కొనసాగించే క్రమంలో రెవిన్యూ అధికారులు హద్దులు నిర్ణయించడం పట్ల పలువురు స్థానికులు, రైతుల నుండి హర్షం వ్యక్తమవుతుంది. కాగా ఈ కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ,మహాదేవపూర్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, పంచాయతీరాజ్ డిఇ సాయిలు, ఏఈ సతీష్, మహాదేవపూర్ డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ పరిశీలకులు, కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, మెట్ పల్లి సర్పంచ్ వెన్నపురెడ్డి సంజీవరెడ్డి, కాళేశ్వరం ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్, వీపీవో శ్యామ్ తదితర రైతులు పాల్గొన్నారు.

## సమర్థవంతంగా మున్సిపల్ ఎన్నికల నిర్వహణ

ప్రజాపక్షం/జనగామ:జనగామ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వయించాలని జనగామ జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ సమర్థవంతంగా, పారదర్శకంగా, చట్టబద్ధంగా నిర్వయించడం కోసం శనివారం పిఒలు, ఎపిఒలతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వయించి అవగాహన కల్పించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఓటర్లకు మౌళిక వసతులు, శాంతియుత వాతావరణం, పోలింగ్ నిర్వాహణ, ఎన్నికల నియమావలి ఉల్లంగ జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల్ని వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో వార్డుల వారిగా క్రమబద్ధంగా కౌంటింగ్ నిర్వహణ, ప్రారంభ, తుది కౌంటింగ్ విధానం, సందేహాస్పద బ్యాలెట్ పేపర్ల పరిశీలన, రీకౌంటింగ్‌కు సంబందించిన నిబంధనలు ఫలితాల ప్రకటన విధానం వంటి అంశాలను తెలియజేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరు తన బాధ్యతను పూర్తి అవగాహనతో తూచా తప్ప పాటించాలన్నారు. ఆ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు పాల్గొన్నారు.

**స్టేషన్‌ఘనపూర్‌లో కౌంటింగ్ కేంద్రం పరిశీలన**

స్టేషన్‌ఘనపూర్ మున్సిపాల్టీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. కౌంటింగ్ హాల్ ఏర్పాటు, అమరిక, కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సిసిటివి పర్యవేక్షణ, ప్రవేశ నిష్క్రమన మార్గాలను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పూర్తి పారదర్శకతతో కౌటింగ్ నిర్వయించాల్సి ఉంటుందన్నారు.

## జనరల్ స్థానాలలో బిసిలను గెలిపించాలి

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



ప్రజాపక్షం/ వరంగల్ : మున్సిపల్ ఎన్నికలలో బిసిలకు ద్రోహం చేస్తున్న రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శనివారం వరంగల్ లో బిసి హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి, బిసి జిల్లా నాయకులు చంద్రశేఖర్, చెరుకల రాజు, నారాయణతో కలిసి ఆయన మాట్లాడుతూ బిసిల పోరాటాల ఫలితంగా స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ విడుదల చేసిన జీవోనెంబర్ 9 పై హైకోర్టుకు వెళ్లి రద్దు చేయించిన బిసిద్రోహి రెడ్డి జాగృతి సంస్థకు చెందిన మాధవ రెడ్డికి మేడ్చల్ జిల్లా చింతలపల్లి మున్సిపాలిటీలో 10వ వార్డు కౌన్సిలర్ గా బిఆర్ఎస్ టికెట్ ఇవ్వడం బిఆర్ఎస్ నిజస్వరూపం బయట పడిందన్నారు. గతంలో 33శాతం ఉన్న బిసి రిజర్వేషన్లు 23శాతం తగ్గించిన బిఆర్ఎస్ 42 శాతం రిజర్వేషన్లకు అమలు జరగకుండా కోర్టుకు వెళ్లిన మాధవ రెడ్డికి బి ఫామ్ ఇవ్వడంతో బిఆర్ఎస్ చిత్తశుద్ధి ఏమిటో అర్ధమైందన్నారు. దేశంలో ఎవరు అడగకుండానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చిన బిజెపి, తెలంగాణ శాసనసభ బిసి బిల్లులు ఆమోదించి కేంద్రానికి పంపించిన వాటిని ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చకుండా బిసిలకు చేసిన ద్రోహాన్ని ఎవరు మర్చిపోరన్నారు. ఎన్నికల ముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసిలకు ఇచ్చిన హామీలను అమలు జరపకుండా, బడ్జెట్లో నిధులు కేటాయించకుండా, కేటాయించిన వాటిని కూడా విడుదల చేయకుండా చేస్తున్నఅన్యాయాలను బిసిలు గమనిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల్లో జరుగుతున్న మున్సిపాలిటి,కార్పొరేషన్ ఎన్నికలలో డబ్బు మద్యం ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బిసి వ్యతిరేక పార్టీల అభ్యర్థులను ఓడించి బుద్ధి చెప్పాలన్నారు. జనరల్ స్థానాలలో బిసి అభ్యర్థులను, ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడే ప్రగతిశీల ప్రజాస్వామ్య శక్తులను, వ్యక్తులను గెలిపించాలన్నారు.

## ప్రతీ అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద



ప్రజాపక్షం/ నర్సంపేట : ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని వరంగల్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. నర్సంపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శనివారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరానికి కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మున్సిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం జెడ్పిసెకండరీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రధానోపాధ్యాయులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా శ్రీనివాస్‌రెడ్డి



ప్రజాపక్షం/రాయపర్తి:మండలంలోని కిష్టాపురం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గిద్దె యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేసి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, ఈదురు యాకయ్య, ఈదునూరి స్వామి, గిద్దె యాకయ్య, గిద్దె సోమయ్య, గిద్దె అంజయ్య, మాడిపెల్లి కుమార్, యాకన్న, అశోక్, ప్రవీణ్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాపక్షం/రాయపర్తి:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను ఎంపిడిఓ కిషన్, తహసీల్దార్ శ్రీనివాస్ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్, సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, పాఠశాల ఉపాధ్యాయుడు గారే కృష్ణమూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో రాణించాలని అన్నారు. క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. క్రీడలలో గెలుపోటములు సహజమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ఐ మండల ఆర్గనైజ్ కమిటీ అధ్యక్షులు పిడి కొమ్ము శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, వీరభద్ర శర్మ, పీడీలు నాగరాజు, సమ్మయ్య, అన్వర్, నరేష్, సందీప్, రామమూర్తి, రమేష్, సురేందర్, పంచాయతీ కార్యదర్శి వినోద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ



ప్రజాపక్షం/ఖిలా వరంగల్:ఫిబ్రవరి 12వ తేదీన జరగబోయే దేశ వ్యాప్తంగా సమ్మెకు సంబంధించిన కరపత్రం మున్సిపల్ కార్పొరేషన్ ఆవరణలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియూ) ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని, ఔట్‌సోర్సింగ్ రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, దహన సంస్కారాలకు రూ.30వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సింగరపు బాబు, జన్ను ప్రకాష్, సింగరపు కృష్ణ, ఎస్ శ్యామ్, బొజ్జ రాజు, ఆర్ సాంబయ్య, జలగం కుమార్, ఆర్ బిక్షపతి, కొమ్ముదాసు, బొజ్జా సతీష్, ధనలక్ష్మి , రాధ, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా పెండెం శ్రీ లక్ష్మీరామానంద్

ప్రజాపక్షం/ నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ అభ్యర్థిగా పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్‌ను శనివారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రకటించారు. మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం శనివారం 25వ వార్డులో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వర్గీయ పెండెం కట్టయ్య కుటుంబం కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని, వారిని సేవలను గుర్తించి పార్టీ కట్టయ్య వారసులకు నర్సంపేట మున్సిపాలిటి చైర్ పర్సన్‌గా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ప్రజలు ఆదరించాలన్నారు.